వార్త

Edition: Hyderabad (Vaartha)

Date: 6 -9- 2006



# సామాజిక చిత్ర ప్రయోక్త ఎల్వీ

## స్మారక స్టాంప్ విడుదల సభలో వక్తల నివాళి

హైదరాబాద్, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

ప్రముఖ సినీ దర్శక నిర్మాత, ఫాల్కే అవార్డు గ్రహీత ఎల్.వి.ప్రసాద్ స్మారక పోస్టల్ స్టాంపును కేంద్ర కమ్యూనికేషన్లు, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖ సహాయ మంత్రి షకీల్ అహ్మద్ విడుదల చేశారు. మంగళవారం ఇక్కడ ఒక కార్యక్రమంలో స్టాంపు విడుదల సందర్భంగా మాట్లాడుతూ- సామాజిక విలువలతో కూడిన సినిమాలను ఎల్.వి.ప్రసాద్ నిర్మించేవారని పేర్కొన్నారు. దేశంలోనే ప్రముఖ ఆస్పత్రిల్లో ఎల్.వి.ప్రసాద్ కంటి ఆస్పత్రి ఒకటని, ఆయన ఏర్పాటుచేసిన ఈ ఆస్పత్రి సామాజికసేవా దృక్పథంతో పనిచేస్తున్నదని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి కె.రోశయ్య అన్నారు. ఇది తెలుగు పరిశ్రమ గర్వించదగ్గ రోజని కేంద్ర బొగ్గు గనుల శాఖ సహాయ మంత్రి దాసరి నారాయణరావు పేర్కొన్నారు. పోస్టల్ శాఖ వద్ద చిత్తూరు నాగయ్య, మహా నటి సావిత్రిలకు సంబంధించిన అర్జీలు చాలా రోజులుగా ఉన్నాయని, వారి పేరిటకూడా త్వరలోనే స్టాంపులువిడుదల చేయాలని మంత్రి షకీల్ అహ్మద్‌ను కోరారు. ఎల్.వి.ప్రసాద్ భారతీయ సినిమాకే ఒక పాఠ్య పుస్తకం లాంటి వారని ఈనాడు పత్రికాధిపతి రామోజీరావు అన్నారు. ప్రముఖ సినీ నటుడు కమల్‌హాసన్, కంటి వైద్య నిపుణుడు గొల్లపల్లి నాగేశ్వరరావు, ఎల్వి కుమారుడు రమేష్ ప్రసాద్, చిత్ర నిర్మాత డి.వి.ఎస్.రాజు ప్రసంగించారు. చీఫ్ పోస్ట్‌మాస్టర్ జనరల్ యశోధర మీనన్‌తో పాటు పలువురు సినీ పరిశ్రమకు చెందినవారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



హైదరాబాద్‌లో మంగళవారం ఎల్.వి.ప్రసాద్ స్మారక స్టాంప్‌ను విడుదల చేసిన కేంద్ర సహాయ మంత్రి షకీల్ అహ్మద్. చిత్రంలో కేంద్ర సహాయ మంత్రి దాసరి నారాయణరావు, రాష్ట్ర ఆర్థిక మంత్రి రోశయ్య, నటుడు కమల్‌హాసన్, ఎల్వి కుమారుడు రమేష్ ప్రసాద్ ఉన్నారు.